మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 4 మార్చి 2025 పేజీలు 8

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ,మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుండగా, పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరగనున్నాయి. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను 22483 మంది విద్యార్థులు రాయనుండగా, పదవ తరగతి పరీక్షలను 13,038 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. ఇంటర్ పరీక్షల కోసం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, పదవ తరగతి పరీక్షలకు 60 పరీక్ష కేంద్రాలు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే మార్చి 5 నుండి ఏప్రిల్ 4 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని,సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించగా, ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆర్టిఓ అధికారులు పరీక్ష ప్రశ్నాపత్రాలను తీసుకువెళ్లేందుకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ నిర్వహించి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు తహశీల్దార్ లు/ డిప్యూటీ తాసిల్దార్లను/గెజిటెడ్ అధికారులను,సబ్ ఇన్స్పెక్టర్ లను పదవ తరగతి పరీక్షలకు ఫ్లయింగ్ స్క్వాడ్లుగా నియమించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్ ,పదవ తరగతి రెండు పరీక్షలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.పరీక్ష కేంద్రాలకు పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష రోజు ప్రశ్న పత్రాలు తీసుకు వెళ్లేందుకు,పరీక్ష అనంతరం జవాబు పత్రాలు తీసుకు వెళ్లేందుకు ఇంటర్మీడియట్ విద్య అధికారులు,పోస్ట్ ఆఫీస్ అధికారులు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా జిల్లాలో ఇంటర్, పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఎలాంటి పేపర్ లీకేజీ, మాస్ కాపీ ,మాల్ ప్రాక్టీస్ వంటివి జరగకుండా చూడాలని, ప్రైవేట్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లు,మొబైల్ ఫోన్ లకు అనుమతి ఉండదని ఆమె స్పష్టం చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్.పి.రాములు, అర్.డి.ఓ నవీన్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధింరిని కౌసర్ జహన్ ,జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, విద్యుత్, మెడికల్, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, సమాచార, పోస్టల్, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎస్ఎల్బీసీలో వేగంగా సహాయక చర్యలు

## - కన్వేయర్ బెల్ట్ పనులు వేగవంతం

## - డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్




**అచ్చంపేటఅర్బన్ మేజర్‌న్యూస్:** ఎస్ఎల్బీసీ సొరంగమార్గంలో వేగంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని సహాయక బృందాల అధికారులతో సమీక్ష, ఎస్ఎల్ బిసి ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు కన్వేయర్ బెల్టు పనులను వేగవంతం చేసినట్లు అధికారులు తెలిపారు సోమవారం ఎస్ఎల్బిసి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారులతో డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్



కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్ఎల్బీసీ)లో సొరంగం లో జరుగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మెనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, టీఎస్–ఎస్పీడీసీఎల్ సీఎండీ

మిగతా 2లో

# కంసాన్‌పల్లిలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

## - ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలంలోని కంసాన్ పల్లి గ్రామంలో సోమవారం శ్రీ శివాజీ యూత్ కమిటీ కంసాన్ పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని భాజపా జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ ఎమ్మెల్యే పర్ణిక విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా.అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ నేటి తరం యువకులు చత్రపతి శివాజీ స్పూర్తిగా తీసుకోవాలన్నారు మహారాజ్ అతని తనయుడు శంబాజీ మహారాజును ఇతర మతస్తులు మతం మారమని ఎంత హింసించిన కూడా ధర్మానికి కట్టుబడి ప్రాణాలు వదిలారు కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పరమతానికి లొంగలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ నేటి యువకులంతా కూడా సనాతన ధర్మ పరిరక్షణ కొరకు పాటుపడాలని చరిత్రను స్మరించుకొని వారి ఆశయాలకు అనుగుణంగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్నాథ్ గౌడ్ జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షులు గుడిసె నరసింహ, బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షులు వడ్ల శ్రవణ్ కుమార్, వెంకటేష్, దామరగిద్ద బజరంగ్దళ్ అధ్యక్షులు మోనేష్ చారి,కంసాన్పల్లి శివాజీ యూత్ కమిటీ సభ్యులు జనార్ధన్, యువరాజ్, భాస్కర్ రాము, శ్రీకాంత్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నేతల్లారా శిఖండి రాజకీయాలు మానుకొని

# నియోజకవర్గ అభివృద్ధికి కలిసి రండి

- వనపర్తి ఓటర్లు తరిమి తరిమి కొట్టిన నిరంజన్ రెడ్డికి బుద్ధి రాలేదు
- నిరంజన్ రెడ్డి నీకు దమ్ముంటే ..ఐటీ టవర్ జీవోను చూపించు..
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ చిత్తుచిత్తుగా ఓడిస్తాం...
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి బీఆర్ఎస్ నాయకులు మాజీమంత్రి నిరంజన్ రెడ్డి శిఖండి రాజకీయాలు మానుకొని వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం బాధ్యతగల ప్రతిపక్ష పాత్ర పోషించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి సూచించారు... సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడారు ఆదివారం వనపర్తి లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. సీఎం రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో ఆదివారం దాదాపు 722 కోట్ల రూపాయలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు సోమవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వనపర్తి మెడికల్ కళాశాల కోసం గతంలో శంకుస్థాపన చేశామని మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా శంకుస్థాపన చేస్తారని పేర్కొనడం ఆయన అవివేకానికి నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జి జి ఎస్ లో భాగంగా 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే గతంలో ఐడి టవర్ కోసం తాము భూమి పూజ చేశామని చెప్తున్నా మాజీమంత్రి కి దమ్ముంటే అందుకు సంబంధించిన జీవో కాపీని విడుదల చేయాలని ఆయన సవాల్ విసిరారు.. నియోజకవర్గంలో ప్రతి పనికి ఒక రేటు కట్టి అవినీతి అక్రమాలతో వందలు వేల కోట్ల అవినీతి భూకబ్జాలకు పాల్పడిన మాజీ మంత్రి ని నియోజకవర్గ ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పి తరిమి తరిమి కొట్టినప్పటికీ అతనికి జ్ఞానోదయం కావడంలేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 2023 మార్చి 9 న "చేంజ్ వనపర్తి సేవ్ వనపర్తి " పేరుతో ప్రజల్లోకి వెళ్లి అతి తక్కువ కాలంలోనే వనపర్తి నియోజకవర్గ ప్రజలు మేఘారెడ్డిని వనపర్తికి ఎమ్మెల్యేగా చేశారన్న సంగతిని మాజీ మంత్రి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తప్పు చెయ్యను తలవంచ బోనని వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను ఆస్తులను కాపాడేందుకు పెద్ద పాలేరుగా పనిచేస్తానని ఎన్నికల కంటే ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పనిచేస్తానని ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలిపారు.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబరు నుండి మొదలుకొని సర్పంచ్. ఎంపీటీసీ. జడ్పిటిసి. మున్సిపల్ చైర్మన్. జెడ్పీ చైర్మన్ వరకు

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
4 మార్చి 2025

## ఎస్ఎల్బీసీలో వేగంగా సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ముషారఫ్ ఆలీ,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కన్వేయర్ బెల్ట్ మరమ్మత్తు పనులు వేగవంతం చేసి ఎస్ఎల్బీసీ ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. డీ%-% వాటరింగ్ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని, రెస్క్యూ ఆపరేషన్లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారులతో డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ప్రమాద ప్రదేశంలో జరుగుతున్న సహాయక చర్యలకు ఎదురవుతున్న సమస్యలపై విశ్లేషించారు సహాయక చర్యల్లో పాల్గొంటున్న 12 సంస్థలకు సంబంధించిన బృందాలతో అధికారులు సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక అధికారులతో సలహాలు, సూచనలు తీసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో సొరంగం లో మట్టి, బురద, కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగంలోకి మీద నుంచి, ఇరువైపుల నుంచి నీరు రాకుండా... అలాగే సొరంగంలో ఇప్పటికే నిలువ ఉన్న నీటిని తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా యంత్రాలు నిరంతరం పని చేస్తున్నాయని అధికారులు వివరించారు

## నియోజకవర్గ అభివృద్ధికి కలిసి రండి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటామని అందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని మీకు ఏమాత్రం దమ్ము ధైర్యం ఉన్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలని బీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే మెగా రెడ్డి సవాల్ విసిరారు... తాను గాని తమ కార్యకర్తలు గాని ఎక్కడైనా ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన తనకు ఫోన్ చేసి... లేదా మెసేజ్ ద్వారా తెలపాలని నియోజకవర్గ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.. కొంతమంది నాయకులు కడుపులో కత్తెరలు పెట్టుకొని పని చేస్తున్నారని ఇది ఎక్కువ కాలం నడవదని నియోజకవర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు అందరికీ ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.. విలేకరుల సమావేశంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్. మాజీ ఎంపీపీ పిచ్చారెడ్డి . ఎల్ సతీష్. మాజీ కౌన్సిలర్ వెంకటేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య పెబ్బేరు కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్ :** మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన జన్మదిన కేకును మాజీ ఎంపీపీ కట్ చేశారు.జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచులు, రవీందర్ రెడ్డి, రఘువర్ధన్ గౌడ్, కాంతారావు, పార్టీ మండల అధ్యక్షులు కోట రాము, యూత్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, స్వామి, కురుమూర్తి, రియాజ్, నరసింహ, వినోద్, శేఖర్, ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ ఐఐటీలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు




**ఊర్కొండ, మేజర్న్యూస్:** ఎయిమ్స్ ఐఐటీలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు రావడంతో పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు సామల శివాని 6వ తరగతి రాష్ట్ర మొదటి ర్యాంక్ సాధించింది. అలాగే సామల ప్రణవి జోనల్ 5వ ర్యాంక్, దొంత మణికంఠ 8వ,తరగతి జోనల్ 7వ ర్యాంక్ సాధించారు. దాంతో పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య విద్యార్థులను సత్కరించి అభినందించారు. జాతీయ స్థాయిలో మరిన్ని ఉన్నతమైన విజయాలు సాధించి గొప్పగా ఎదగాలని తెలియజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బాల్ రాజు, ప్రిన్సిపాల్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్ ఐఐటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### 1000 కోట్ల రూపాయల నిధుల పేరుతో హంగామా చేసిన ప్రభుత్వం

# శంకుస్థాపనలు మాత్రం 550 కోట్ల రూపాయలకే

**- 550 కోట్ల అభివృద్ధి కార్యక్రమంలో కేంద్రం వాటా ఉందన్న విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడు సీఎం రేవంత్ రెడ్డి**

**- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం లేకపోతే ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదు**

**- కిషన్ రెడ్డి పై చేసిన విమర్శలకు వెంటనే బేసరత్తుగా క్షమాపణ చెప్పాలి - బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**



**వనపర్తి టౌన్ మేజర్న్యూస్:** సోమవారం రోజు బిజెపి జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ 1000 కోట్ల నిధుల పేరుతో హంగామ చేసిన ప్రభుత్వం శంకుస్థాపనలు మాత్రం 550 కోట్లకే పరిమితమయ్యాయని విమర్శిస్తూ పనులు ఎంత కాలంలో పూర్తి చేస్తారు చెప్పకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ని విమర్శించడం బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని సాధారణ రైతు కుటుంబం నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగారు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని పార్టీల కండువాలు మార్చిన చరిత్ర నీదని ఓటుకు నోటు కేసులో ఏ క్షణంలోనైనా తీర్పు వస్తే జైలుకు వెళ్లాల్సిన నీవు కిషన్ రెడ్డి మీద విమర్శలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది శ్రమజీవులుల్ ఆచూకీ లేక వారం రోజులైనా బాధ్యతగల ముఖ్యమంత్రి సందర్శించడానికి సమయం దొరకలేదని మీరు చేసిన 550 కోట్ల అభివృద్ధి పనులలో కేంద్ర వాటా ఉందని విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం లేకపోతే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదని రైతు రుణమాఫీకి పదివేల కోట్లు అప్పుకు కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీ కొరకు కిషన్ రెడ్డి ఇంటికి పోయి బతిమిలాడిన విషయాన్ని మరిచిపోవద్దని కిషన్ రెడ్డి లేకపోతే మామునూరు ఎయిర్పోర్ట్ రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం హైదరాబాద్ మెట్రో గిరిజన విశ్వవిద్యాలయం రామగుండం ఎరువుల కర్మాగారం పసుపు పసుపు బోర్డు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటయ్యాయి అనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని కిషన్ రెడ్డి పై చేసిన విమర్శలకు వెంటనే బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్ బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గడాల గోపీనాథ్ యాదవ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూర్లో భూ కబ్జాలపై ప్రత్యేక కమీషన్తో విచారణ జరిపించాలి: సిపిఐ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆత్మకూరులో భూకబ్జాలపై ప్రత్యేక కమిషన్ వేసి విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ఆత్మకూరు పట్టణం బాబా నగర్ కాలనీ టిఎన్జీవో భవన్ పక్కన 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి షాపులు నిర్మిస్తున్నారని కమీషనర్ టి పి ఓ ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో 5 రోజులపాటు నిర్మాణాలు ఆపాలని, ఆక్రమణదారుపై చర్య తీసుకోవాలని నిరసన దీక్ష చేపట్టినా చర్య తీసుకోలేదని వారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వ భూములను సబ్ రిజిస్టర్ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని దృష్టికి తెచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కబ్జాలపై కలెక్టర్కు వివరించామని తగు చర్య తీసుకుంటామని సానుకూలంగా స్పందించారన్నారు. ఆత్మకూరులో ప్రైవేట్ వెంచర్లు వేసినప్పుడు 10 శాతం భూమిని ప్రజల సౌకర్యం కోసం ఖాళీగా ఉంచగా, ఆ భూములను కొందరు కబ్జా చేశారన్నారు. స్మశాన వాటిక భూములను కూడా ఆక్రమించారన్నారు కబ్జా చేసిన భూములకు సబ్ రిజిస్టర్ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్నారు. బంగారు శ్రీనివాసులు రోడ్డున ఆక్రమించి నిర్మిస్తున్న రెండు షాపుల నిర్మాణాన్ని ఆపాలని కమీషనర్ కు టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని, నిర్మాణం కొనసాగుతూనే ఉందన్నారు. కారకులైన కమీషనర్ టిపిఓ సబ్ రిజిస్టార్ లను సస్పెండ్ చేయాలన్నారు. చర్య తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జే రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ ,శ్రీహరి, మండల నేతలు లక్ష్మీనారాయణ చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి - డీఐఈఓ కౌసర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయినవని, పరీక్షలు పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించడానికి పరీక్షా కేంద్రాల సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి కౌసర్ జహాన్ అన్నారు. మార్చి 5 నుండి నిర్వహించబోయే ఇంటర్ వార్షిక పరీక్షల ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారుల కు సమావేశం నిర్వహించారు. హాల్ టికెట్ లను ఇంటర్నెట్ నుండి డౌన్ లోడ్ చేసుకొని పరీక్షకు హాజరవ్వచ్చు అన్నారు.పరీక్షా నిర్వాహకులు సమన్వయంతో పనిచేస్తూ, విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి థియరీ పరీక్షల వివరాలు తెలియజేసారు. సోమవారం పరీక్ష సెంటర్ లను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు మార్చి 5 వ తేదీ నుండి ప్రథమ సం., 6 వ తేదీ నుండి ద్వితీయ సం. పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సం. జనరల్ 8916, ఒకేషనల్ 2006 మొత్తం 10,922 విద్యార్థులు, ద్వితీయ సం. జనరల్ 8,2269, ఒకేషనల్ 1721 మంది మొత్తం 9,947 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, 02 ఫ్లైయింగ్ స్క్వాడ్, 03 సిట్టింగ్ స్క్వాడ్, 36 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 36 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలియజేసారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ కౌసర్ , తో పాటు డీఈసీ సభ్యులు జి .ఉమా మహేశ్వర్ ,ఎం రవీందర్,జిల్లా ప్రశ్నాపత్రాల ఇంఛార్జ్ ఎస్ గోపాల్ కార్యాలయ సిబ్బంది సందీప్ కుమార్ రెడ్డి ,సాదిక్ ,పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి - కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్నగర్, మేజర్న్యూస్:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో మాట్లాడుతూ. విద్యుత్ సరఫరా,త్రాగు నీటి సరఫరా పై దృష్టి సారించాలని కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. మండలం లో గ్రామాలు, హ్యాబిటేషన్ లలో విద్యుత్ సరఫరా,త్రాగు నీరు సమస్య లేకుండా వేసవి ముగిసే వరకు పర్యవేక్షించాలని,గ్రామాల్లో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రిపేర్ లకు నిధులు మంజూరు చేసినట్లు విద్యార్థినీ,విద్యార్థులకు ఎటువంటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎల్.అర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు పూర్తి ఫీజు మార్చి 31 లోగా చెల్లిస్తే 25 శాతం రాయితీ పొంద వచ్చని,ప్లాట్ యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్లాట్ క్రమ బద్దీకరణ చేసుకోవాలని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జాంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, ఎంఈఓగా ఉపాధ్యాయులుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు ఎంఈవోగా కార్తీక్ పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎంగా మంజులతో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు అనంతరం పాఠశాల హెడ్ మాస్టర్ పి.రేవతి మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంలో కుడా ఉన్నత చదువులు అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు ప్రధానోపాధ్యా యురాలు సూచించారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రతిఒక్క విద్యార్థులందరికీ ఆఫర్ నెంబర్ కంపల్సరీ ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బురెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను ప్రార్థన సమయంలో సందర్శించి విద్యార్థులందరికీ ఆఫర్ నంబర్ వచ్చేటట్లు చేయాలని, అదేవిధంగా ప్రతి విద్యార్థికి చదవడం రాయడం మరియు చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది, పాఠశాలలోని కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను పెట్టాలని మండలంలోని ప్రధానోపాధ్యాయులకు సూచించడం అయినది. అదేవిధంగా దోర్నాల మరియు గుర్రోనిపల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. మిడ్లైన్, ఎఫ్ఎ3,ఎఫ్ఎ4 మార్కులను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది.

## వచ్చే ప్రతి ఫిర్యాదుపై చర్య తీసుకోవాలి
### - డి.ఎస్పి వై. మోగిలయ్య



**గద్వాల మేజర్‌న్యూస్:** పోలీస్‌స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం చర్య తీసుకొవడం జరుగుతుందని డి.ఎస్పి వై.మోగిలయ్య అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు డి .ఎస్పి మోగిలయ్య జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన డి.ఎస్పి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో భూవివాదాలు, కుటుంబ అస్తి పంపకాల తగాదాలు, సైబర్ మోసాలు, వేధింపులు, ఇతర అంశాల పై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొనీ వెంటనే రిపోర్ట్ పంపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. గద్వాల్,ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టీ. శ్రీను, రవి బాబు, టాటా బాబు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి




**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా, ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి చక్కటి వేదికని,ఈకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

# అంబేద్కర్ అభయ హస్తం మార్గ దర్శకాలు విడుదల చేయాలి

### - కుల వివక్ష పై ప్రతిఘటన ఉద్యమాలు - ఈ నెల 8న మహిళా దినోత్సవ సెమినార్
### - కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు




**పాలమూరు మేజర్‌న్యూస్:** చేవెళ్ల ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పై సీఎం మౌనం వీడాలని, తక్షణమే అంబేద్కర్ అభయహస్తానికి మార్గదర్శకాలు ప్రకటించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ అరుంధతి భవన్లో జరిగిన కెవిపిఎస్ రాష్ట్రస్థాయి సమావేశాల ముగింపులో ఆయన ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. బడ్జెట్ కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేయాలన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా ఏడాదికి 750 కోట్లు కేటాయించాలన్నారు. దళితులకు అసైన్డ్ చేయబడిన భూములకు తక్షణమే పట్టాలు ఇచ్చి రైతుబంధు రైతు బీమా ఇవ్వాలని కౌలు రైతులకు వర్తింపచేయాలని కోరారు. సంక్షేమ హాస్టల్ల అద్దెభవనాలకు అద్దె చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన మెస్ కాస్మోటిక్ చార్జీలు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితుల ఎక్స్గ్రేషియా ఏళ్ల తరబడి పెండింగ్ లో పెట్టడం విచారకరమన్నారు. మరోవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ రద్దుకు కుట్ర, కుతంత్రాలు పన్నుతుందని ఫలితంగా మతోన్మాద మూక దాడులు కుల దురహంకార హత్యలు పెట్రేగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మనువాద భావజాల బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలవల్లే మహిళల అణిచివేత, హింస,సామూహిక అత్యాచారాలు కొనసాగడానికి కారణం అవుతుందని విమర్శించారు. మార్చి 8న మహిళా దినోత్సవ సందర్భంగా మనువాదం దళిత మహిళ హక్కులు అనే అంశంపై సెమినార్లు నిర్వహించి మహిళలను చైతన్యం చేస్తామన్నారు. కుల దురహంకార హత్యలు నివారించాలని, తక్షణమే కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్ర సాంకేతిక రంగం పురోభివృద్ధి చెందిన దేశంలో కుల వివక్ష అంటరానితనం కొనసాగడం సిగ్గుచేటన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించి వివక్ష అంటరానితనంపై అధ్యయనం చేసి ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నామన్నారు. అభ్యుదయ, ప్రగతిశీల శక్తులు, విద్యార్థి యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున, అతిమెల మాణిక్యం అధ్యక్షతన జరిగిన అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్యా, మీసాల కురుమయ్య, మనోహర్, ఆరూరి కుమార్, రాధాకృష్ణ, ప్రకాష్ శరత్, సురేష్,సంపత్,దినకర్, రామ్మూర్తి, వివిధ జిల్లాల నాయకులు పులిజాల పరశురాములు, బాలపీరు,బాలకిషన్,దేవేందర్, దేవదానం,శ్రావణ్, నాగేశ్వరరావు, మల్లెల మాణిక్యం రాజు, భగత్,కాశన్న పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షల వేళల్లో మార్పులు అనాగరికం
## వెంటనే నిర్ణయం వెనక్కి తీసుకోండి: ఏబీవీపీ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షల సమయాల్లో రంజాన్ మాసం పేరుతో మార్పులు చేయడాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ అంశంపై ఏబీవీపీ వనపర్తి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అర్జున్ సాతర్ల మాట్లాడారు. అయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని, భద్రతను పూర్తిగా పట్టించుకోకుండా మధ్యాహ్నం 12:15 నుండి 3:15 వరకు పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అవివేకపూరితమని, విద్యార్థులపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. మండుతున్న ఎండలు, అధిక ఉష్ణోగ్రతలు ఉన్న ఈ కాలంలో మధ్యాహ్నం పరీక్షలు నిర్వహించడం విద్యార్థులకు శారీరక, మానసిక ఒత్తిడిని పెంచుతుందని పేర్కొన్నారు.తల్లిదండ్రులు, వైద్య నిపుణులు ఒంటి పూట బడులు నిర్వహించాలని సూచిస్తున్న తరుణంలో, ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలను ఫణంగా పెట్టి, ఓటు బ్యాంకు రాజకీయాలకు గురి కావడం దారుణం అని ఏబీవీపీ మండిపడింది. విద్యార్థుల భోజన సమయాన్ని నిర్లక్ష్యం చేయడం, మిట్టమధ్యాహ్నం పరీక్షలు పెట్టడం, విద్యార్థుల శ్రేయస్సును పరిగణనలోకి తీసుకోకుండా ఈ మార్పులు చేయడం సీర్ట్ అధికారుల అవివేకాన్ని ప్రతిబింబిస్తోందని ఏబీవీపీ ఆరోపించింది. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం వెంటనే ఈ అన్యాయమైన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోంది. ఉదయం వేళల్లోనే పరీక్షలు నిర్వహించేలా సవరించిన సమయపట్టికను ప్రకటించాలని కోరుతోంది. లేదంటే, ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేయడంతో పాటు, ప్రభుత్వ అనైతిక విధానాలను ప్రజల్లో విస్తృతంగా ఎండగడుతుందని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, ఓంమేష్, బంటి, నితిన్, మరియు తదితరులు పాల్గొన్నారు

# నేతన్నకు చేయూత పథకంలో మాకు అవకాశం కల్పించండి



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కొరకు ప్రవేశపెట్టిన నేత్తన్న కు చేయుత త్రిఫ్ట్ ఫండ్ పథకంలో మాకు అవకాశం కల్పించండి అని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు జరిగిన ప్రజావాణిలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన గట్టు మండలం కొత్తపల్లి గ్రామ చేనేత కార్మికులు గత కొన్ని సంవత్సరాలు నుండి చేనేత వృత్తిని నమ్ముకుని జీవన ఆధారం కొనసాగిస్తున్న మాకు చేనేత సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం కల్పించాలని కలెక్టర్కు జోగులాంబ గద్వాల జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ మీలాంటి యువత చేనేత వృత్తిని చేస్తున్నందుకు చాలా సంతోషం మీలాంటి యువకులు ముందుకు వచ్చి చేనేత పరిశ్రమను బలోపేతం చేయాలని కులవృత్తులను కాపాడాలని కలెక్టర్ చెప్పడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలలో మీలాంటి యువకులకు ముందు ముందు మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చేనేత కార్మికులు మోహన్ వీరేష్ హొసూరు శ్రీరామ్ కుమార్ రామాంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సోమవారం ప్రజాపాలనలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, కాంట్రాక్టర్ రామన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు హన్మంతు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి,మాజీ %ూఎజఉశీబంశ్రీఎ% శ్రీనివాస్ రెడ్డి,వేగనాథ్, ఆజమ్ ,మోహన్, బాలరాజు ,వెంకటయ్య,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## తైక్వాండో ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో పథకాలు సాధించిన విద్యార్థులు



**మదనపురం మేజర్ న్యూస్:** హైదరాబాద్‌లో జరిగిన 13వ ఓపెన్ స్టేట్ లెవెల్ తైక్వాండో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్, శ్రీ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో కొత్తకోట, మదనాపురం మండలాలకు చెందిన అగ్రహారం, పాలెం, కనిమెట్ట మరియు మోజర్ల గ్రామాలకు చెందిన విద్యార్థులు మొత్తం 40 మంది పాల్గొనడం జరిగింది. అని కోచులు శివశంకర్, రవి, పరుశరాములు తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులు 5 గోల్డ్ మెడల్, 15 సిల్వర్ మెడల్, 10 బ్రోంజ్ మెడల్ సాధించడం జరిగింది. వీరికి తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ మాస్టర్ చేతులమీదుగా మెడల్స్ ను అందించడం జరిగింది. టోర్నమెంట్లో విజయం సాధించిన విద్యార్థులను సీనియర్ మాస్టర్స్ పెంటన్న యాదవ్ ,నరేందర్ సాగర్ సాగర్ ,శీను, సంతోష్ ,నరేష్ నాయుడు ,రమేష్ రెడ్డి, మాధవ్ ,శివయ్య ,యాదగిరి అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ల మరియు పెన్నుల పంపిణీ చేసిన కేదార్నాథ్ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా సంగినేనిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా కార్యదర్శి కేదార్నాథ్ సహకారంతో పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నుల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు భయంతో కాదు బాధ్యతతో రాయాలని పరీక్షలు అంటే టెన్షన్ పడకుండా ఒత్తిడిని జయిస్తే మీదే విజయం అలాగే విద్యార్థులందరూ మన గ్రామానికి మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో టీజీవిపి వనపర్తి నగర సంయుక్త కార్యదర్శి వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ ఉపాధ్యాయులు, మాధవి లత,గోవిందు,మల్లయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఏనుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రపంచ వినికిడి దినోత్సవం



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పట్టణంలోని ఏనుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఆసుపత్రి వైద్య బృందం హియరింగ్ క్యాంపు నిర్వహించారు. 85 మంది పెద్దలు,50 మంది చిన్నపిల్లలు పాఠశాల స్థాయి విద్యార్థులకు వినికిడి పరీక్షలు నిర్వహించారు. వారిలో 15 మందికి ఉన్నత చికిత్స అవసరమని గుర్తించి ప్రభుత్వ జనరల్ దవాఖానలో చికిత్సలు తీసుకోవాలని సూచించారు. మరో ఐదుగురికి వినికిడి పరికరాలు అవసరమని గుర్తించి జాగ్రత్తలు సూచించారు.కార్యక్రమంలో వైద్యులు చంద్రశేఖర్, ఏవోఐ అధ్యక్షులు శ్రీకాంత్, అసోసియేట్ ప్రొఫెసర్ వైష్ణవి, రమేష్, మాజీ కౌన్సిలర్ కొరమోని వెంకటయ్య, ఆడియో మెట్రి టెక్నీషియన్ సతీష్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

### - నేడు హలో మాల - ఛలో అలంపూర్ - జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో -ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వార్థ బుద్ధితో ఓటు బ్యాంకు రాజకీయాలకు దళితుల మధ్య విభజన చేస్తున్నాయని ఆరోపించారు.రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ కుట్రలను దళితులంతా ఐక్యంగాతిప్పి కొట్టాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దళితుల అభివృద్ధి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా చేవేళ్ల డిక్లరేషన్ ప్రకారం పెరిగిన దళితుల జనాభా దామాషా ప్రకారం 20శాతం రిజర్వేషన్ పెంచాలన్నారు. మందకృష్ణకు భయపడి షమీమ్ అక్తర్ కమిటీ గడువు పొడగించడం సరి కాదన్నారు.మందకృష్ణ మాల ఉపకులాల మధ్య చిచ్చుపెట్టి మాలల్ని అణిచివేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దళితులకు జరుగుతున్న నష్టాన్ని, అన్యాయాన్ని తెలియజేసేందుకు నేడు హలో మాల చలో పేరుతో గద్వాల జిల్లా అలంపూర్‌లో విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రత్యక్ష యుద్ధనికి మాలలు బయటకు రావాలని కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ హాజరుకానున్నారని, మాల ఉపకులాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలోజిల్లా అధ్యక్ష కార్యదర్శులు గండీటి చిన్న పత్తి మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోనెల ఆనంద్, అధికార ప్రతినిధి గుడ్ల రవికుమార్,కోశాధికారి వాల్తాటి ఆంజనేయులు నాయకులు టంకర శ్రీనివాస్ రెంట్ల తిరుపతయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ విభజన హామీలు గాలికి వదిలేసిన కేంద్రబడ్జెట్

### - సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** బయ్యారాం ఉక్కు పరిశ్రమ,ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ప్రాజెక్టులకు జాతీయ హెూదా, హై స్పీడ్ రైల్వే లైన్ తదితర కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ లో ప్రస్తావించలేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్‌రాం విమర్శించారు.మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో మార్కెట్‌యార్డ్‌లో సదస్సు జరిగింది. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆద్వర్యంలో సిఐటియు జిల్లా నేత గోవింద్ రాజ్ అధక్షతన జరిగిన జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిగా జి వెంకటరామరెడ్డి హాజరై మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సబ్సిడీల తగ్గింపు, జాతీయ గ్రామీణ ఉపాధికి సరిపడు నిధులు కేటాయించపోవడం దారుణమన్నారు. ఆకలిసూచిలో భారత దేశం 105 వ స్థానంలో ఉందని, సేంద్రియ పంటలకు వెళ్లితే పంటకు దిగుబడి తగ్గుతుంది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశవ్యాప్తంగా 1 లక్షమంది రైతుల ఆత్మ హత్యలు జరిగాయని ఆయన అన్నారు.వ్యవసాయ పరిశోధనను ప్రైవేట్ వారికి అప్పజెప్పేందుకు నిర్ణయించినారని,ఉపాధి హామీ పథకం కు అరకొర నిధులు 86 వేల కోట్లు కేటాయించారు. కనీసం 3 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.బడా పారిశ్రామిక వేత్తలకు 22 శాతం పన్ను ఉద్యోగస్తులకు మాత్రం 30 శాతం పన్ను వేస్తున్నారు,అని దేశంలో 1శాతం మంది సంపన్నుల చేతిలో 40 శాతం సంపద కేంద్రీకరించబడిందన్నారు.బీమా కాంపెనీలకు 25 శాతం పంటల భీమ డబ్బులు వెల్తున్నాయని విమర్శించారు .100 మంది నుండి 200 మంది బిలియనీర్లు అయ్యారు తప్ప దేశంలో పేదరికంని ర్మూలించబడలేదన్నారు. అంతర్జాతీయంగా 18 శాతం ముడి చమురు రేట్లు తగ్గినా పెట్రోల్‌డీజిల్ ధరలు తగ్గడం లేదు, మిర్చి రేటు క్వింటాల్ కు 50 వేల నండి 15 వేలకు పడిపోయింది. పత్తి,ధరలు తగ్గాయి. ధరల స్థిరీకరణ నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదన్నారు. పప్పులు నూనెలు విదేశాలనుండి దిగుమతి అవుతున్నాయి.14 రకలా చౌక ధర దుకాణాల ద్వారా అందివ్వాలి అని అన్నారు .కార్మిక కనీస వేతనం,ఉద్యోగ భద్రత,ప్రమాద భీమా సౌకార్యాల గురించి పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, మెప్మా ఆర్పీల యూనియన్ జిల్లా నాయకులు జ్యోతి,ఆశా యూనియన్ నాయకులు గోవిందమ్మ, ఎస్ఎఫ్ఐ నేతలు నర్సింహ,నయ్యుం, యశోద, ఎల్లప్ప, శివ, వెంకటేష్,ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

### - రాష్ట్ర బడ్జెట్లో 5 శాతం నిధులు కేటాయించాలి ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య



**పాలమూరు మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని, రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలని ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. సోమవారం నేటి జిల్లా కార్యాలయంలో జరిగిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహబూబ్ నగర్ కమిటీ విస్తృత సమావేశం లో నేను పాల్గొని ప్రసంగించారు. 2012 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని, దీనితో వికలాంగులు ఎట్లా బ్రతుకుతారని ప్రశ్నించారు. నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్న వికలాంగుల పెన్షన్స్ పెంచడం లేదని వాపోయారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లొ వికలాంగులకు మొండి చెయ్యి చూపిందన్నారు.వికలాంగుల కోసం అమలావుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపిందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి, ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు టి మధు బాబు మాట్లాడారు.జిల్లాలో వికలాంగుల సమస్యలు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నవికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయనందున వికలాంగులు తీవ్ర నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . సర్టిఫికెట్స్ ఉన్న వికలాంగులకు పెన్షన్స్ మంజూరు చేయాలన్నారు. పరికరాల కోసం దరఖాస్తు చేసినా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించిప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు నిర్మించాలని,బోగస్ సదరం సర్టిఫికెట్స్ రద్దు చేయాలని,అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని,ప్రతి వికలాంగునికి ప్రభుత్వ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు టి మధుబాబు, కార్యదర్శి రామకృష్ణ, నాయకులు పారిజాత, మొగులయ్య పాల్గొన్నారు.

## నాన్న ఆశయ సాధన కోసం సేవ కార్యక్రమాలు - రోగులకు అల్పాహారం పంపిణీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా వారి నాన్న మీదిగేరి కన్నప్ప వర్ధంతి సందర్భంగా సోమవారం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి నాన్న బాల్యంలో ఉన్నప్పుడు సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలి అని చెప్పేవారను అందుకే శక్తి కొలది దేశ నాయకుల, కుటుంబ సభ్యుల జయంతి,వర్ధంతి సందర్భంగా ఈ సేవ కార్యక్రమాలు చేస్తున్నా మనితెలిపారు. వారి గ్రామంలో ప్రతి సంవత్సరం పదవ తరగతి లో మొద టి,రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్తులకు మొదటి బహుమతి నగదు 1500,రెండవ బహుమతినగదు బహుమతి 1000 రూపాయలు అందజేస్తామనితెలిపారు.అదే విధంగా అంగన్వాడీ పిల్లలకుపలకలు, విద్యార్థులకు నోటు పుస్తకాలు,పరీక్ష ప్యాడ్లు మరియు ఆసుపత్రిలో రోగులకు పండ్లు మొదలగు సేవ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ తమ శక్తి కొలది సేవ కార్యక్ర మాలు చేసి సమాజంలోని బీద వారికి అండగా నిలవాలని కోరారు.

# మనికొండ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పాలనా దినోత్సవం



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ రూరల్ మండలంలోని మనికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ అనుభవాలను విద్యార్థులకు చెబుతూ క్రమశిక్షణతో మెలగాలని, ఉపాధ్యాయులు ఎంతో శ్రమకోర్చి బోధించే పాఠాలను శ్రద్ధగా విని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రధానోపాధ్యాయులుగా రికిత,కలెక్టర్ గా ఎస్.పల్లవి, ఆర్. జె.డి.గా జనని,డి.యి.ఓ. గా స్నేహలత, ఎం.యి.ఓ గా కీర్తన, ఉపాధ్యాయులుగా అంజలి, శైలజ, మనీషా, శివాని, అనూష, అశ్విని, సింధు, సంధ్య, అఫ్రీన్ బేగం,హరిక,చందన, వెంకటేశ్వరీ, నందిని, జె.చైతన్య, జె.శిరీష మొత్తం 36 మంది విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రవికుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శ్రద్ధగా చదువుకొని పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.

# ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



**మక్తల్ మేజర్‌న్యూస్** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా ఆర్జెడిగా బి వెన్నెల, జిల్లా కలెక్టర్‌గా అయేశ, డిప్యూటీ కలెక్టర్గా మేఘన, జిల్లా విద్యాధికారిగా స్పందన, మండల విద్యాధికారిగా అంకిత, పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయురాలుగా లింగమ్మ, ప్రధానోపాధ్యాయురాలుగా నవిత తదితరులు వివిధ పోస్టుల హోదాల్లో క్రమశిక్షణతో చాలా హుందాగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో మక్తల్‌కు పథకాల పంట




**మక్తల్ మేజర్ న్యూస్** నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 2 వరకు జరిగిన 4 వ సౌత్ జోన్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో మక్తల్ నియోజకవర్గానికి చెందిన12 మంది బాల బాలికలు పాల్గొని, తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున ఆడి, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి క్రీడలలో రాణించి, 5 బంగారు పథకాలు 7 వెండి పథకాలు,1 కాస్యపథకం మన విద్యార్థులు సాధించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి. గోపాలం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యక్ష కార్యదర్శులు భూషణ్, రజిత దాస్, వివిధ రాష్ట్రాల సెక్రటరీలు, పిడి, పిఈటిలు, వెయ్యి మంది క్రీడాకారిణులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై కుట్ర రాజకీయాలను తిప్పి కొడతాం

## - దోషులను వెతికి పట్టుకోవడంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరి - మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్** బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడు, చిన్న స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగినటువంటి బీసీ వర్గానికి చెందిన డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ఎదుగుదలను చూసి ఓర్వలేకే, త్వరలోనే మంత్రి పదవి దక్కుతుందన్న అక్కసుతోనే ఆయనను అడ్డుకోవడానికి పనిగట్టుకుని మరి ఆయన మీద అసత్య ప్రచారాలు చేస్తూ రహస్య పత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు విడుదల చేస్తున్నారని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ కుమార్, నాయకులు కోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు మంత్రి పదవి దక్కుతుందని అక్కస్సుతోనే కుట్ర రాజకీయాలకు తెర లేపారని, వీటిని సమర్థంగా అడ్డుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. నియోజవర్గ అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, ఆయనపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత 18 రోజుల్లోనే సంగంబండ కెనాల్ బండరాయిని పగలగొట్టేందుకు రైతుల ఖాతాలో కోట్ల రూపాయల నిధులు జమ చేశారని గుర్తు చేశారు. మక్తల్ నియోజవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటుతోపాటు, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న డయాలసిస్ సెంటర్ ను తాజాగా ప్రారంభించుకున్నారని గుర్తు చేశారు. దీంతో పాటు నియోజవర్గంలో దాదాపు 170 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, 150 పడకల ఆసుపత్రిని అతి త్వరలో ప్రారంభించుకునేందుకు చర్యలు చేపడుతున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా దాదాపు 30 సంవత్సరాలకు పైగా ప్రజల డిమాండ్ లో ఉన్న మక్తల్ -పేట -కొడంగల్ ఎత్తిపోతల పథకంతో ఉట్కూరు పరిసర ప్రాంతాల్లో సాగుభూములకు సాగునీరు ఇచ్చేందుకు ఎత్తిపోతల పథకాన్ని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. యాసంగి సీజన్లో రైతులు సాగు నీళ్లకు ఇబ్బందులు పడుతుంటే కర్ణాటక ప్రభుత్వం ,అక్కడి సీఎం సిద్ధిరామయ్యతో మాట్లాడి దాదాపు 5 టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయించిన అపర భగీరథుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని కొనియాడారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి సమిష్టిగా మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయత్రి అనిల్, గొల్లపల్లి నారాయణ, వల్లంపల్లి లక్ష్మణ్, ఆడం శ్రీనివాసులు, వాకిటి శ్యామ్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్ , శ్రీనివాసులు, రంజిత్ రెడ్డి, నేతలు రాయికోడ్ ఆనంద్, హేమ సుందర్, శంషుద్దీన్, గడ్డం రమేష్, వాకిటి హనుమంతు, ఓబ్లేష్, చెన్నయ్య గౌడ్, కర్ని దత్తు, బహదూర్, గుంతలి రవి,నాగరాజ్, అశోక్ గౌడ్, నీలాగౌడ్, ఆనంపల్లి రమేష్, శేఖర్, బ్యాగరి సురేష్, మెకానిక్ రాము , బోయ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని ఘనంగా సన్మానించిన కెవిపిఎస్ నాయకులు






**పాలమూరు మేజర్ న్యూస్:** కెపిఎస్ రాష్ట్రస్థాయి సమావేశాలకు ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరైన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీని ఘనంగా సన్మానించారు. గతేడాది డిసెంబర్ సిపిఎం రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనందున కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు జ్ఞాపిక అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కెపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు, జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య భారత రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం, సీఐటీయూ నాయకులు ఏ. రాములు, కిల్లే గోపాల్, కెవిపిఎస్ రాష్ట్ర ఆఫీసు బేరర్స్ నందిపాటి మనోహర్, అరూరి కుమార్, సురేష్ కుమార్, కోట గోపి, రాధాకృష్ణ,మంద సంపత్, దుర్గం దినకర్, రామ్మూర్తి ప్రకాష్ కారత్, వెంకట్ రాములు, పరశురాములు, కాశన్న, లక్ష్మీదేవి, రాధిక, పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం పోరాటమే మార్గం: %ూXుఖజ% రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని %ూXుఖజ% కార్యాలయంలో సెకండ్ ఏఎన్ఎం ల జిల్లా విస్తృతస్థాయి సమావేశం కృషావేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల యొక్క హక్కుల సాధన కోసం వర్గ పోరాటాలే మార్గం అని పోరాటాల ద్వారానే విజయాలు సాధిస్తామని తెలిపారు. సెకండ్ %ూచీవీ% ల సమస్యలు పరిష్కారం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని ఈ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనేక సమస్యలకు ఫలితాలను రాబట్టామని.. కార్మిక వర్గం సంఘటితంగా పోరాటం చేస్తేనే పాలకవర్గాలు పనిచేస్తాయని తెలిపారు. సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు చాలా పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కారం చేయాలని సెకండ్ %ుఅఎ% ల కు 100% గ్రాఫ్ శాలరీ తో ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని. ఇటీవల రాసిన ఎగ్జామ్స్ పోస్టులను పెంచాలని. ఉద్యోగాలకు అర్హులు కానీ సెకండ్ ఏఎన్ఎం లకు 100% గ్యాస్ శాలరీ తో పాటు గ్రాడ్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కార సాధన కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఏఐటీయూసీగా తిరగబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ సెకండ్ ఏఎన్ఎం ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి. లక్ష్మమ్మ. సుమిత్ర. అరుణ మాధవి.పార్వతి.విజయ లక్ష్మి. శివ లీల. నాగ లక్ష్మీ. ఆరతి. ఈశ్వరమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - బిజెపి నాయకులు ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణాలను సహించేది లేదు



**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండల కేంద్రంలో సోమవారం రోజు బీసం చెన్నయ్య సాగర్ అధ్యక్షతన నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ ఊసరవెల్లి మాదిరిగా పార్టీలు మార్చే నీతిలేని వ్యక్తి లక్ష్మీకాంత్ రెడ్డి చేసిన ఆరోపణలను సహించేది లేదని హెచ్చరించారు. ఆదివారం రోజు నర్వ మండలంలో పోలీస్ స్టేషన్ ముందు బిజేపి ధర్నా అని చెప్పి అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకుడు చేసిన ధర్నా హాస్యాస్పదం అని అన్నారు. మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పైన ఆధారాలు లేని ఆరోపణలు చేసిన బిజెపి నాయకుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిని తీవ్రంగా హెచ్చరించడం జరిగింది. మఖ్తల్ ఎమ్మెల్యే గౌరవ శ్రీహరి ఎన్నికల కంటే ముందు డబ్బులు లేవని, ఎమ్మెల్యే గెలిచిన తర్వాత కోట్లు సంపాదించాడని, కార్లు కొన్నాడని, భూములు కొనుగోలు చేశారని, కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నవారందరికి సవాల్ విసురుతున్నాము అని తెలిపారు. ఏఒక్క ఆధారమైన ఉంటే ఉత్తరాలు రాసేవారు బహిరంగంగా వచ్చి చూయించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ వారిని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేఎంసీ శివసాయినగర్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శివసాయినగర్, పరిసర కాలనీలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీ అధ్యక్షులు రంగస్వామి, రమణారెడ్డి, రామారావు, శివశంకర్, మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్‌లు అన్నారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కే.అశోక్‌రెడ్డిని కలిశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి జీఎం మహేందర్ నాయక్‌కు తక్షణమే ఫోన్ చేసి అందించాలని ఆదేశించారని వివరించారు.

## భక్తిభావాలతోనే సమాజంలో శాంతి

● బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ

కొత్తూర్, మేజర్‌న్యూస్ (మార్చి 03): భక్తిభావాలు, దైవచింతనలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని కొత్తూర్ మండల బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఆధ్యాత్మికత, భక్తిభావాల పెంపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన కోరారు. కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి గ్రామంలో నూతనంగా చేపడుతున్న బీరప్ప దేవాలయ నిర్మాణానికి సోమవారం ఆయన 51వేల రూపాయల విరాళంను ఆలయక మిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్పస్వామి ఆలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం లభించడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. బీరప్ప దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు విరాళాలు అందజేసి ఆయన అనుగ్రహానికి పాత్రులు కావాలని ఎమ్మె సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు

● మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 03):రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి ఎర్రకుంట, ఉమర్ ఫారూకి మసీదు సమీపంలో డ్రైనేజీ సమస్య తీవ్రతను స్థానికుల ద్వారా ఫిర్యాదులు అందడంతో సోమవారం మున్సిపల్ కమిషనర్ సందర్శించి డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చేపట్టారు. స్థానికంగా ఉన్న మంది హోటల్ నిర్వాహకులే కారణమని తెలుసుకొని, హోటల్ నుండి డ్రైనేజీ నీరు వీధిలోకి రాకుండా చర్యలు చేపట్టాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు. అలా కాని పక్షంలో నోటీసులు అందజేసి, హోటల్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు హస్సన్ షా, ఎంఏ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించాలి

● మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలి ● సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు



లోయపల్లిలో నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శిస్తున్న సీపీఎం నాయకులు

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 03) : మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించి, మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. మండలంలోనే లోయపల్లి రెండో అతిపెద్ద గ్రామం కావడంతో గ్రామంలో ప్రభుత్వ హస్పిటల్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఇబ్రహీంపట్నం లేదా నగరంలోని ప్రైవేట్ హస్పిటల్ వెళ్లి వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వానికి పేద ప్రజల ఆరోగ్యం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, లేని యెడల సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బోయపల్లి సుధాకర్, గ్రామ కార్యదర్శి ఊరుపక్క లింగం, శాఖ కార్యదర్శి కిరణ్, నాయకులు వెంకటయ్య, యాదయ్య, జనార్దన్, శేఖర్, శ్రీకాంత్, జంగయ్య, గణేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# 5నుండి 14వరకు ఉపాధిహామి సామాజిక తనిఖీ గ్రామసభలు

● ఈనెల 15న మండల పరిషత్ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక ● వివరాలు వెల్లడించిన ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ ఏపిఓ నర్సింగ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 03): మాడ్గుల మండలంలోని అన్ని గ్రామపంచాయతిల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈనెల 5 నుండి 14వరకు సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ మాడ్గుల ఏపిఓ నర్సింగ్ తెలిపారు. నాలుగు విడతలుగా నిర్వహించే గ్రామసభల్లో భాగంగా మొదటి విడతగా ఈనెల 5న నల్లవారిపల్లి, నల్లజెర్వు, ఈనెల 6న కొత్తబ్రాహ్మణపల్లి, అప్పారెడ్డిపల్లి, కొల్కులపల్లి, బ్రాహ్మణపల్లి, కలకొండ, నాగిల్ల గ్రామాలలో అదేవిధంగా ఈనెల 7న నర్సంపల్లి, 8న కాట్రగానితాండ, అందుగుల, 9న అవురుపల్లి, జయరాంతాండ, దొడ్లపహాడ్, సుద్ధపల్లి, గిరికొత్తపల్లి, అంతంపేట, ఈనెల 10న కూభ్యతాండ, 11న ఇర్విన్, పకీరతాండ, పల్గుతాండలలో గ్రామసభలు ఉంటాయని ఏపిఓ తెలిపారు. అదేవిధంగా మూడో విడతగా ఈనెల 12న సండ్రాల్ల గడ్డతాండ, చంద్రాయన్‌పల్లి, ఫిరోజ్‌నగర్, అన్నెబోయిన్‌పల్లి గ్రామాలలో, నాలుగో విడతగా ఈనెల 13న మాడ్గుల, నర్సాయపల్లి, 14న ఆర్కపల్లి, పల్లెతాండ, జర్పులతాండ, రాందుగ్యాల, గుడితాండ, కాశగూడెంలలో ఉపాధిహామి పనులపై సామాజిక తనిఖీ గ్రామసభలు ఉంటాయని, అదే విధంగా ఈనెల 15న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక ఉంటుందని ఏపిఓ నర్సింగ్ తెలిపారు.

# 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి




ఎల్ఆర్ఎస్‌పై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ ఎస్.రవీందర్ రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మార్చి 03) : ప్రభుత్వం కల్పిస్తున్న 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ ఎస్.రవీందర్ రెడ్డి సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పై పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారం వార్డు కార్యాలయంలో సోమవారం కమీషనర్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడతూ ఈ నెల 31 వరకు ధరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం వనియోగదారులకు 25 శాతం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. అలాగే అనుమతి లేని లేఅవుట్లలో 10 శాతం రిజిస్ట్రేషన్ అయ్యి మిగతా వాటిని కూడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌తో పాటు ఎల్ఆర్ఎస్ ఛార్జీలు చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఎల్ఆర్ఎస్ పై ఎలాంటి సందేహాలు ఉన్న పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కార్యాలయంలో సంప్రధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ మేనేజర్ కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు నివారణకు కృషి చేయాలి..

మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 3)ః

అగ్ని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సీతారాం దూళిపాళ అన్నారు. ఆ మద్య మణికొండ మున్సిపల్‌లోని తరుచు అగ్ని ప్రమాదాలు సంబవిస్తుండంతో అందుకు గానూ అగ్ని ప్రమాద నిరోదక వాహనాలు మున్సిపల్‌లోని ఏర్పాటుచేయాలని బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి నానాక్‌రాంగూడా ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ఐఆర్‌డిఎ ఆఫీసు వెనుక గల సంబంధిత అధికారి డైరెక్టర్ జనరల్ ఫైర్ సర్వీస్ నాగిరెడ్డిని కలిసి మణికొండలో దాదాపు 2 లక్షల మంది పై చిలుకు జనాబా ఉన్నదని ఫైర్ సర్వీస్‌లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఫైర్ సర్వీస్ ఏర్పాటుచేయాలని వినతి పత్రం అందజేశారు.




ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధన్‌రాజ్, ముఖ్యకార్యదర్శి గుట్టమీది నరేందర్, సినియర్ నాయకులు అందె లక్ష్మణ్‌రావు, గౌరుకంటి విఠల్, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, సంఘం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, యాలల కిరణ్, కందాడ ప్రవీణ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మహమ్మద్, సుమన్, యాలల బెన్ని, అశ్వక్ అలి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని చిన్న వడ్డీకి చెందిన తిక్క స్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అభయ హస్తం పథకం ద్వారా ఐదు వేల రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న చంద్రశేఖర్ కెవెంకటయ్య మేస్త్రి బాలయ్య కొంకలి కృష్ణయ్య తెలుగు బాలయ్య కర్రోళ్ల కురుమయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు

## విందు వేడుకల్లో పాల్గొన్న అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** కొత్రతండాకి చెందిన కీ"శే కొత్ర గెగ్యా కుమారుడు వినోద్ వివాహ విందువేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించినా బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలి -సిఐటియు



**నారాయణపేట టౌన్ మేజర్న్యూస్:** జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరుతూ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కృష్ణకి సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ సోమవారం రోజు వినతిపత్రం అందజేశారు. నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని డిపిఓ దృష్టికి తీసుకెళ్లారు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. దీనికి స్పందించిన జిల్లా అధికారి రెండు మూడు రోజుల్లో కార్మికుల ఖాతాలలో వేతనాలు పడే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు అని వారు తెలిపారు

## విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి కేసు నమోదు





**రేవల్లి మేజర్ న్యూస్ :** రెండు ఎకరాల తరిపోలానికి నీరందించేందుకు వెళ్లిన రైతు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఘటన ముంపు గ్రామమైన పాత బండరాయిపాకులలో జరిగింది. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం.. గ్రామానికి చెందిన తల్లారి చిన్న నాగయ్య (59) అనే రైతు తన రెండెకరాల పొలంలో వరి పైరు పెట్టడం జరిగింది. సోమవారం ఉదయం 9గంటలకు పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి బోరుమోటర్ స్విచ్ వేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో గురై పక్కనే ఉన్న కాలువలో పడి మృతి చెందినట్టు చెప్పారు. చుట్టుపక్కల రైతులు నీటిపై తేలుతూ కనిపించిన చిన్ననాగయ్యను మృతదేహం గమనించి గ్రామంలో ఉన్న కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. చిన్న నాగయ్య కు భార్య, ముగ్గురు కూమార్తెలు ఉన్నారని. అ ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. విద్యుత్ అధికారులు, పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన రైతు కుటుంబానికి ప్రభుత్వ అధికారులు స్పందించి వారికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కోరారు. మృతుడి భార్య ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మల్లయ్య వెల్లడించారు

## ఆపదలో ఆదుకునే వ్యక్తి డీఎన్ఆర్



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** ఆపదలో ఆదు కునే వ్యక్తి డీ ఎన్ ఆర్ అని కాంగ్రెస్ యువ నాయకులు మధురెడ్డి అన్నారు. మండ లంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల రాములు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా రూ.5000/- అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆపదఅంటే ఆదుకునే వ్యక్తి మా మండలంలో ఉండడం పేదలకు ఎంతో సంతోషాన్నిస్తుందని అన్నారు. భరోసా కల్పిస్తున్న వ్యక్తికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెల్ల చెన్న య్య, మాజీ ఉప సర్పంచ్ పరుశరాములు, హుస్సేన్, కాంగ్రెస్ యువ నాయకులు మధురెడ్డి, నవీన్, వసీం, జంషీద్, వంశీ పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి స్పెషల్ టెస్ట్ 2 పరీక్షలను డిసిఈబి సెక్రటరీ ప్రతాప్ రెడ్డి



**ధరూర్ మేజర్న్యూస్:** ఉప్పేరు,గార్లపాడు గ్రామాలలో జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలను సందర్శించిన డిసిఈబి సెక్రెటరీ ప్రతాప్రెడ్డి పరిశీలించడం జరిగింది. పరీక్షకు 110 మంది విద్యార్థులకు గాను 89 మాత్రమే హాజరైనారు. విద్యార్థులు తక్కువ సంఖ్యలో హాజరైనందువల్ల అసంతృప్తి చెందారు. గురువారం నుండి జరిగే ప్రీ ఫైనల్ పరీక్షలకు విద్యార్థులందరూ 100% హాజరయ్యేటట్లు చర్యలు తీసుకోగలరని తెలిపారు. ప్రతి పరీక్ష తప్పనిసరిగా వ్రాయాలని, ఈ నెల రోజులు విద్యార్థులందరూ టీవీలకు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, పట్టుదలతో చదివి మని ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ప్రీ ఫైనల్ పరీక్షలలో తప్పనిసరిగా నంబర్ వేసిన జవాబు పత్రము ఇవ్వాలని తెలియచేయనైనది. ఇంగ్లీష్, గణితం పరీక్షకు మోడల్ ఓఎంఆర్తో పరీక్షలు నిర్వహించబడును అని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియచేయనైనది. అందరు హెచ్ఎంలకు ఎంఈఓ ద్వారా రేపు ఓఎంఆర్ లు అందచేయబడును.

## దర్గా తొలగింపుపై తహసిల్దార్కు ఫిర్యాదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన గండికుంట సర్వే నంబర్ 325లో గత కొన్ని సంవత్సరాల నుండి ఉన్న దర్గాను,భూమి పట్టాదారు రియాజ్ షరీఫ్ తొలగించి సర్వేనెంబర్ 330లో నిర్మించారని,ఈవిషయంపై తగు చర్యలు తీసుకోవాలని సోమవారం మండల తహసిల్దార్ శ్రీనివాసులుకు యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన ఎండి జమీల్ ఫిర్యాదు చేశారు.ఈవిషయంపై తహసిల్దార్ శ్రీనివాసులును వివరణ కోరగా,ఫిర్యాదు స్వీకరించామని విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో హమీద్, బి.నర్సింలు, కోస్గి.రాజు, ఎండి.జమ్మూ, మరికంటి .రాజు, నిరటి.కేశవ ులు, కోస్గి.రా ఘవేందర్,తది తరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు బాధితులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### - సీపీఐ, సీపీఎం నాయకులు శ్రీనివాసులు, బాలస్వామి




**చారకొండ, మేజర్న్యూస్:** జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారి (167) బాగంగా చారకొండ నుంచి మర్రిపల్లి వరకు 2 కిలోమీటర్ల మెర చేపడుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణం పనుల్లో ఇళ్లు కోల్పోయిన 29 మంది బాధితులకు వెంటనే ఇళ్లస్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా నాయకుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు, సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామిలు అన్నారు. సోమవారం వారు చారకొండలో విలేకరులతో మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో ఇళ్లు కోల్పోయి బాధితులు రోడ్డున పడ్డారని అన్నారు. బాధితులు 12 రోజుల పాటు రిలే నిరహార దీక్షలు చేపట్టడంతో అచ్చంపేట మ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు తహసీల్దార్ అద్దంకి సునిత బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాలు. వస్తామని హామి ఇచ్చారని అన్నారు. అదికారులు వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆద కోవాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు సీపీఐ మండల కార్యదర్శి ఏసారపు అశోక్ గౌడ్, మద్ది నారాయణరెడ్డి, జెల్ల బాలయ్యగౌడ్, మొగిళ్ల శ్రీను మదు, మానుపాటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు వడదెబ్బలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్నగర్, మేజర్న్యూస్:** ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల వడదెబ్బ గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు డాక్టర్ సలహాలను పాటించాలని, ఎండ సమయంలో బయటికి వెళ్లకుండా ఉండాలని, తప్పని పరిస్థితి బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు తీసుకోవాలని ,ఓ ఆర్ ఎస్ పాకెట్లు, నిమ్మరసం, మజ్జిగ ,పండ్ల రసాల వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు .సన్నని, వదులుగా ఉండే, లేత రంగు దుస్తులు వాడటం, సూర్యరశ్మి తలపై తగలకుండా టోపీ ,టవల్ వంటివి ధరించడం చేయాలని చెప్పారు . ఎండలు అధికంగా ఉన్న సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఉదయం, సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలని తెలిపారు. చిన్నపిల్లలు,గర్భిణీ లు వయోవృద్ధులు ఎక్కువగా వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ,ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారికి ఓ ఆర్ ఎస్ ద్రావణంతోపాటు, తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు . అలాగే ఐసిడిఎస్ ,ఇతర శాఖలలో ఎండలో ఎక్కువగా పని చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని ,వడదెబ్బకు గురైన వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ను సంప్రదించాలని, సరైన సలహాలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.కృష్ణ వడదెబ్బ కారణాలు, నివారణ చర్యలు, ముందు జాగ్రత్త చర్యలపై వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్.డి. ఓ నవీన్,జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి జిల్లా సంక్షేమ అధికారిని జరీనా బేగం, డి.అర్.డి. ఓ నర్సింహులు,నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధు సూదన్ గౌడ్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, %చీజణ% ప్రోగ్రాం అధికారి డా శశికాంత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు .

## ప్రజావాణిలో 25 ఫిర్యాదులు - జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను పెండింగ్పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మంది రంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఆర్.డి.ఓ.రాంచందర్, ఎ.ఓ. జయసుధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలను మరమ్మతులు చేయించండి : యువత మండలి సభ్యులు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో జాతీయ రహదారి 167 వ రోడ్డులోని వీధి లైట్లు సరిగ్గా పనిచేయడం లేదు. చీకటిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అందువలన సంబంధిత అధికారులను ఆదేశించి లైట్లు త్వరగా మరమ్మతు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. అని మరికల్ యువక మండలి సభ్యులు గ్రామ సెక్రటరీకి మండల ప్రజా పరిషత్ అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకు మండల అధ్యక్షులు నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు, గేసుదాస్, పి అంజప్ప, పి శేఖర్, కె వెంకటేష్, ఇంతియాజ్ ఎస్.నవీన్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్క రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నా రు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వారి సమస్యలపై 35 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావులతో కలసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కొసం దూర ప్రాంతాల నుండి నమ్మకంతో వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సి.పద్మయ్య,సి.భాస్కర్,జి.శ్రీను,సి.వెంకటేష్ మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వరి, బియ్యం లారీల పట్టివేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వరి 6 లారీలు,1 లారీ పీడీఎస్ బియ్యం అక్రమంగా సరిహద్దు కర్ణాటక కు తరలిస్తుండగా సోమవారం రాత్రి డిఎస్పీ వెంకటేష్ బృందంతో దాడులు నిర్వహించి లారీలు పట్టుకుని స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ సీవీల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహన్ ఆదేశాల మేరకు రాష్ట్రం నుండి అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న 7లారీలను విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం లారీలను తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలించడంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసిన్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో పండరి ఇన్స్పెక్టర్, వెంకటేశ్వర్లు,డిటీ, ఎస్సై, ప్రభాకర్, ఉన్నారు.

# విద్యార్థులకునాణ్యమంతమైన భోజనం అందించాలి

### - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి





**గోపాలపేట మేజర్న్యూస్:** విద్యార్థులకు నాణ్యవంతమైన భోజనం అందించాలని ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తెలిపారు సోమవారం మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో ఆకస్మికంగా ప్రాథమికపాఠశాల పశువుల ఆస్పత్రి ఆరోగ్య మిత్ర సెంటర్‌ను పరిశీలించారు విద్యార్థులకు మంచి భోజనంతో పాటు విద్యను అందించాలన్న ఉద్దేశంతో జనరల్ నాలెడ్జి పై పట్టు సాధించేందుకు గణితము సైన్స్‌కు సంబంధించిన పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు పాఠశాలలో వంట గదిని పరిశీలించారు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంచి భోజనం అందించాలని ఆదేశించారు రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరస్తుందని చెప్పారు పశువుల ఆసుపత్రి ఆరోగ్య మిత్ర సెంటర్ ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు చిన్నారెడ్డి వెంట మండల జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి లోకేశ్వర్ రెడ్డి పర్వతాలు హెచ్ఎం నర్సింలు తదితరులున్నారు

## శ్రీశ్రీశ్రీ శివాలయం, ఆంజనేయులు స్వామి దేవాలయం ప్రారంభోత్సవ, విగ్రహ ప్రతిష్ట మహెూత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్న్యూస్:** మండలం పరిధిలోని ఖమ్మం పాడ్ గ్రామంలోని శ్రీ శివాలయం మరియు ఆంజనేయులు స్వామి దేవాలయం ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవము కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ శివాలయం, ఆంజనేయులు స్వామి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవము ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం జరిగినది. ఎమ్మెల్యేకి గ్రామస్తులు, నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి,గుడి తప్పనిసరిగా ఉండాలి దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్ప బడుతుంది గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని దేవాలయ అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపడుతున్నారో అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్యతతో ఆ దైవ అనుగ్రహంతో గ్రామం అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పం జరిగింది.రైతులు అభివృద్ధి చెందాలి పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలని. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, డి.ఆర్ విజయ్, కృష్ణయ్య సార్, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, హనుమంతు రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి - కలెక్టర్ సిపట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** పదోతరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పదోతరగతిమార్చి 2025 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 39 కేంద్రాలు ఎంపిక చేయబడ్డాయి జిల్లా మొత్తం మీద 7637 మంది విద్యార్థులు రెగ్యులర్గా 65 మంది విద్యార్థులు వన్స్ ఫెయిల్డ్ అభ్యర్థులు పరీక్ష రాయబోతున్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం 39 చీఫ్ సూపర్డెంట్లు మరియు 39 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 6 మంది సి కస్టూడియన్లు ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందినీ నియమించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు తెలియజేశారు.సోమవారం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎక్కడ కూడా రూల్స్ కు విరుద్ధంగా పని చేయరాదని, నియమ నిబంధనలు అతిక్రమించ కుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలనిఆదేశించారు. అమ్మాయిలను ఫ్రిస్కిన్గ్ చేయటానికి ప్రతి సెంటర్లో ప్రత్యేకమైన కేబినెట్ ఏర్పాటు చేయాల్సిందిగా సూచిం చారు.సి ఎస్, డివోలు, ఇన్విజిలేటర్ మొబైల్ ఫోన్లు స్మార్ట్ వాచెస్ తీసుకుని రాకోడదని అదేవిధంగా పరీక్ష రాస్ అభ్యర్థులను కూడా ఎలక్ట్రానిక్ గార్డెన్స్ అనుమతించకూడదని తెలియజేశారు.ఎగ్జామినేషన్లో పాలుపంచుకునే ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేసే జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. పరీక్షలను సజావు గా నిర్వహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ కృష్ణ రెడ్డి, బాలాజీ లు ఏ సి జి ఈ ఆంజనేయులు గారు, సిఎంఓడిసిఇ బి సెక్రటరీ రాజేంద్రకుమార్ యాదయ్య శెట్టి పాల్గొన్నారు.

## ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలి

### - స్పెషల్ ఆఫీసర్ శంకరాచారి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో,మిషన్ భగీరథ అధికారులతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శంకరాచారి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవిలో ప్రజలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కల్పించే త్రాగునీటి సదుపాయం,ఉపాధి హామీ కూలీలకు పనివేళలో అవసరమగు వసతులు కల్పించాలని,ఉపాధి పనికి ఉదయం సమయంలో వెళ్లి మధ్యాహ్నం వరకు ఇంటికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ భద్రు నాయక్,ఏపీవో జ్యోతి,ఎఈలు సమీఉల్లా ఖాన్, మహేష్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,టీఎలు,ఎఫ్ఎలు తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్, మద్దూర్
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757